ఇరుగు పొరుగు మేడల మీద వాటాలలోకి అద్దెకు వచ్చిన వాళ్ళ తాలూకు రమణ. పద్మ- తాము వేరు వేరు కాలేజీలలో ఒకే క్లాసు చదువుతున్నట్లుగా తెలుసుకున్నారు. హఠాత్తుగా ఒక రోజున కలిసిన మాటలలో. ఆ చనువుతోనే. ఒకనాడు పద్మ రమణ సహాయం అర్థించింది. తన నొకానొకడు మొరటుగా వెంబడిస్తున్నాడని అందమైన ఆడపిల్ల తన "హెల్ప్" కోరినందు కుబ్బి తబ్బిబ్బయి. అతగాడిని ఒక దరువువేసి కూర్చున్నాడు "హీరో"లాగ. తానామెకు అందగాడయిన రక్షకుడుగా భావించి. ఇంకా రెండు కేసులలాగే పరిష్కరించడంతో. చనువుతో సినీమాలు. షికార్లు ఆ పిల్లతో జరిగిపోయినై. రక్షకుడనే భావంలో నుంచి ప్రియుడనే భావం పెంచుకున్నాడు రమణ.

పద్మకు తన అందాన్ని చూపి పురుషులాకర్షణలో పడాలనేది ఒక ఉబలాటం! అందుకని చొరవగా మాట్లాడు తుంది. దానిని. ఆకర్షణనూ అవకాశంగా తీసుకొని స్నేహం చేసే మగపిల్లవాడు. తట్టుకోలేక వెంటబడితే పద్మ ఇరుకులో పడి అతగాడిని వదలించుకోవడం కోసం రమణకు తన నిస్సహాయతను వెల్లడించి ఆశ్రయం కోరి అడ్డుపెట్టుకుంది. అలాంటి పరదాలు ఆ విధంగా తీర్చుకుంటూనే పరీక్ష ప్యాసయితే. ఆమె మీద మోజు పెంచుకొని. చదువుకు ఎగనామం పెట్టి. రమణ తప్పి ఊరుకున్నాడు.

కొన్నాళ్ళకు ఇదేతరహాలో పద్మ. ఇంకొక 'బోయ్ ఫ్రెండ్' తో ఉండటం చూశాడు రమణ. ఆమె ఒంటరిగా వుండగా ఉక్రోషంతోనీ వింత ద్రోహి వనుకోలేదని కర్కశంగా అనేశాడు. "నామీద నీకేమిటి అధికారం? హెల్ప్ అడిగితే చేశావు. అందుకనే నీతో సినిమాలకు వచ్చాను- చెల్లు!" అనేసింది రోషంతో. "నీవు నా దానివనుకున్నాను." అన్నాడు కరుకుగా. "పరీక్ష తప్పిన మొద్దువు! ఏమయినా అను కుంటావు" అన్నది. "ఛీ! మోసకత్తెవు!" అని వెళ్ళిపోయాడు కాంక్రీంచి ఉమ్మి వేసి.

పద్మ తన తలి దండ్రులను రమణ తల్లి దండ్రుల దగ్గరకు తీసుకువచ్చింది మరోజున. "మీ అబ్బాయి. నన్ను తన దానిననుకున్నాడుట! ఏదో ఇరుగుపొరుగు పిల్లవాడు కదా అని చనువుగా మాట్లా డితే హద్దు తప్పుకున్నాడు. మీరు అదు పులో పెట్టుకుంటారా? మమ్మల్ని పెట్టించ మన్నారా?" అన్నది.

తల్లి దండ్రులు రమణను అడిగారు "ఆ పిల్ల చెప్పేది నిజమేనా?" అని.

"నిజమే! తప్పంతా నాదే" అని తల వంచుకున్నాడు రమణ. "మేము మంద లిస్తాం" అన్నారు తల్లి దండ్రులు. పద్మ విజయగర్వంతో వెళ్ళిపోయింది. రమణ కంటి వెంట రెండు నీటి బొట్లు రాలినై.

ఏమండీ
ఏమిటండీ?
చిన్న మాట
చెప్పండి.
అబ్బే మరేం లేదు.
అయితే సరే
అరెరె.... అలా వెళ్తారేం. నా మాట వినండి.
(చిరునవ్వుతో) ఊ.... చెప్పండి గబ గబ.
ఓహ్.... నేను.... నిన్ను....మామూలే మరి.
అదా సంగతి. ఛ.... పోండి.
నిన్ను వదిలి ఎలా వెళ్ళనూ. నేను నిన్ను ప్రేమిస్తున్నానోచ్.
అలాగా. ఎంత అదృష్టం. నేను కూడా అంతే!
ప్రేయసీ!
ప్రియా!
(ఇద్దరూ కలసి)అహా..ఏమి భాగ్యమూ. ఎంతో ఆనందమూ.. లల్లలా....
సరేగానీ ఓనా ప్రేయసీ
ఏవిటి ప్రియతమా?
అడగటం మరిచా. నీ పేరూ?
పేరులో ఏముంది.
చదువూ?
చదువెందుకు చెప్పు
ఉద్యోగమో?
హు.... అదే ప్రధానమా?
ఈ దొంక తిరుగుడెందుకు .... కట్నం ఎంతిస్తావ్?
ఏమిటా పిచ్చి ప్రశ్న?
నా బొంద. ఎంతిస్తావో చెప్పేయ్‌ముందు డిమాండా....?
అవును చెప్పి తీరాల్సిందే.
ఎహె పో
ఛీ పో
నీతో మాట్లాడ్డం నాదే బుద్ధి తక్కువ.
నాదీనూ.

ప్రేమట ప్రేమ. సిగ్గులేకపోతేసరి. పోపో
ఫూల్. ఇడియట్
స్కౌండ్రల్-గెటవుట్.